క్లుప్తంగా

వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవం



సన్మానం అందుకుంటున్న అన్నా కృష్ణచైతన్య

కంభం: స్థానిక కాపవీధిలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి గ్రామోత్సం వైభవంగా నిర్వహించారు. ఉదయం దీక్ష హోమం, బలిహారణ, ప్రత్యేక పూజల అనంతరం రాత్రికి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కుమారుడు అన్నా కృష్ణచైతన్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

అంజిరెడ్డి మృతికి ఎమ్మెల్యే కేపీ నివాళి



అంజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: మండలంలోని బుచ్చనపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, పొదిలి నిర్మమహేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడు కొలగట్ల అంజిరెడ్డి(57)అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం అంజిరెడ్డి మృతదేహాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సందర్శంచి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మండల కన్వీనరు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, యేబు తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ బాబూరావు

మార్కాపురం టౌన్: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ బాబూరావు ఆదేశించారు. సోమవారం సాయంత్రం మార్కాపురంలోని డ్వాక్రా బజారులో మార్కాపురం, తర్లుపాడు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19లోగా ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి ఉండాలని చెప్పారు. స్త్రీనిధి, జగనన్న తోడు, లైవ్ స్టాక్, జగనన్న ఉన్నతి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హర్షవర్ధన్, మేనేజర్ సులోచన, ఏపీఎంలు రమేష్‌బాబు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవుని రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతి సమేత రాజనగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. రథోత్సవ కార్యక్రమానికి ఉభయదాతలుగా గొండ్ల కుటుంబాలకు చెందిన దంపతులు వ్యవహరించారు. మంగళవారం వసంతోత్సవం, బుధవారం ఏకాంతసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయిని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో పంచాయతీలకు ఆదాయం



కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ నారాయణరెడ్డి

మార్కాపురం టౌన్: గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి పంచాయతీలకు ఆదాయం పెంపొందించే చర్యలు తీసుకోవాలని డీపీఓ నారాయణరెడ్డి సూచించారు. సోమవారం సాయంత్రం మండలంలోని రాయవరంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన సందర్శించారు. తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారు చేయాలని, పొడి చెత్తను శుద్ధి చేసి అమ్మాలన్నారు. షెడ్ చుట్టూ తీగ జాతి మొక్కలు నాటితే వర్మీ కంపోస్టు త్వరగా తయారవుతుందన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి నాగేశ్వరావు, ఎక్స్‌టెన్షన్ అధికారి రాంమోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు



కంభం: కందులాపురం కూడలిలో..



గిద్దలూరులో..



త్రిపురాంతకంలో..



మార్కాపురంలో..



కురిచేడులో..



దొనకొండలో..



వై.పాలెంలో..

దర్శి టౌన్: నియోజకవర్గంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, డీవైఎఫ్‌ఐ, సీపీఎం, ఎల్‌ఐసీ, ఆశా కార్యకర్తలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు చోట్ల మేడే జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తాండవ రంగరావు, గోగు వెంకయ్య, ఆర్.రామకోటిరెడ్డి, షేక్ కాలేబాషా, జాలా సుశీల, కేవీ పిచ్చయ్య, కోటంశెట్టి హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, ఆర్.కరుణానిధి పాల్గొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర దళిత సేన నియోజకవర్గ కార్యదర్శి జి.ప్రేమ్‌కుమార్, గట్టుపల్లి ప్రసాద్, నాగమణి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: కార్మికులు కలిసి మెలసి ఐక్యంగా మెలగాలని సీఐటీయూ నాయకుడు టి.ఆవులయ్య అన్నారు. మేడే సందర్భంగా సోమవారం పట్టణంలోని కారు స్టాండ్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆటో స్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఎర్ర జెండాలు ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు బి.రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు పద్మ, నరసింహులు, శ్రీనివాసులు, వై.రమేష్, ఆశా, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఏటా యూనిఫాం, కొబ్బరి నూనె, చెప్పులు, కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కోరారు. సీఐటీయూ డివిజన్ కార్యదర్శి టి.దానం, వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు బి.గాలెయ్య, పంచాయతీ కార్మికులు అమృతరాజు, అబ్రహం, కాశయ్య, రంగయ్య, దీనావలి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: కార్మిక హక్కుల కోసం కలిసి పోరాడుదామని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ కన్వీనర్ గురునాథం ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పతాకాలు ఎగురవేశారు. నాయకులు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండలంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం మండల కార్యదర్శి శీలం ఏసోబు, యూటీఎఫ్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు వర్ధన్, ఏఐటీయూసీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఆచారి, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సంఘ నాయకులు కృష్ణ, తడికల శ్రీనులు జెండాలు ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శి పూర్ణకంటి తిరుమలయ్య, పంచాయతీ కార్మికుడు మిద్దె రంగస్వామి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మేడే వేడుకలను కార్మిక సంఘాలు సోమవారం ఉత్సాహంగా జరిపాయి. ఏఐటీయూసీ, యూటీఎఫ్, సీపీఐ, సీపీఎం, ముఠా వర్కర్స్, ఆటో వర్కర్స్, పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ యూనియన్‌ల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఆయా సంఘాల నేతలు జెండాలు ఆవిష్కరించారు. ఆయా సంఘాల నాయకులు అమీర్‌సాహెబ్, డి.శ్రీనివాస్, టీసీహెచ్ చెన్నయ్య, కేవీ కృష్ణగౌడ్, బి.రామయ్య పాల్గొన్నారు.

దొనకొండ: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సోమవారం స్థానిక బస్టాండు సెంటర్, సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండాను ఎగురవేసి ఐక్యంగా నినాదాలు చేశారు. కర్నా హనుమయ్య, జొన్నలగడ్డ చినరాజు, కుందుర్తి అనిల్, గురుబ్రహ్మం, రామయ్య, బాలరాజు, బిల్డింగు, పంచాయతీ, ఆటో, రిక్షా, పౌర సరఫరాల కార్మికులు పాల్గొన్నారు. సీపీఐ దొనకొండ కార్యదర్శి బెజవాడ ప్రభాకర్ ఆధ్వర్యంలో రైల్వే వైద్యశాల ఎదురు జెండాను ఎగురవేశారు. మండల కార్యదర్శి చెన్నుబోయిన గురుమూర్తి మాట్లాడారు. అనంతరం గురుమూర్తిని సీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. సీపీఐ దొనకొండ కార్యదర్శి బెజవాడ ప్రభాకర్, సహాయ కార్యదర్శి గూడూరి రత్నం, బచ్చలకూరి మరియదాసు, నాగమణి, గుండు ఆశీర్వాదం పాల్గొన్నారు.

తాళ్లూరు: మండలంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తూర్పుగంగవరంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసి మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచులు చాట్ల నాగమణి, వలి, సుబ్బారావు, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచి కాశిరెడ్డి, నాయకులు చాట్ల ఇమ్మానియేలు, చందన, పూనూరి దేవదానం, యూనియన్ అధ్యక్షుడు షేక్ మస్తాన్, ఉపాధ్యక్షుడు జాష్టిగిరి బాబు, యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు. తాళ్లూరు ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులు జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బోడపాటి హనుమంతరావు, రామారావు, బాలకోటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కురిచేడు: కార్మికులు హక్కుల కోసం పోరాడాలని సీఐటీయూ మండల గౌరవాధ్యక్షుడు సందు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సీఐటీయూ పతాకాన్ని పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్‌కుమార్ ఎగురవేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఫాతిమా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆశా వర్కర్ రంగమ్మ, ప్రభావతి, పంచాయతీ వర్కర్స్ సాల్మన్, లూకయ్య, గురవయ్య, దేవదాసు, యర్రయ్య, కుమారి, ఆశా వర్కర్లు నాగమల్లేశ్వరి, యోగేశ్వరమ్మ, నాగేంద్రం, గొసియా, వెంకటరత్నం, హబీబ్ పాల్గొన్నారు. స్థానిక ఎన్ఎస్‌పీ కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎన్ఎస్‌పీ డీఈఈ విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి వెంకటయ్య, ఎన్ఎస్‌పీ ఏఈ ప్రసన్నకుమార్, చంద్రశేఖర్, సుజానమ్మ, శ్రీనివాసరావు, కొండలు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

మార్కాపురం: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురంలో సోమవారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సీపీఐ, సీపీయం కార్యాలయాల వద్ద జెండాలను ఆయా పార్టీల నాయకులు నాసరయ్య, కాశిం, రఫీ, సోమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేస్తోందని విమర్శించారు. రైల్వే, ఎల్ఐసీ, విశాఖ ఉక్కు, హిందూస్థాన్ పెట్రోలియం తదితర సంస్థలను నష్టాల పేరుతో అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్, ఎల్ఐసీ కార్యాలయం, జిల్లా వైద్యశాల, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు సోమయాజుల శాస్త్రి, వెంకటరెడ్డి, అల్లూరయ్య, రంగస్వామి, రూబెన్, సుబ్బరాయుడు, కరీంబాషా, వై.నాగేశ్వరరావు, నల్లబొతుల శ్రీనివాసులు, ఒ.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా ఆశ వర్కర్ల యూనియన్, నాయకురాలు ఎం.బాలమ్మ జెండా ఆవిష్కరించారు. కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాపిరెడ్డి, జే నాగరాజు, శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌అలీ, వెంకటేశ్వర్లు, నాగూర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మేడేను కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు పతాకావిష్కరణలు చేశారు. అనంతరం ర్యాలీ చేసి మేడే విశిష్టతను వివరించారు. ఆయా సంస్థలకు చెందిన డి.శ్రీనివాస్, బాణాల రామయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, ఖాసిం, రాజారామయ్య, బీవీ నరసింహారావు, వెంకట్రావు, పిచ్చయ్య, గాలిరెడ్డి, దమ్ము చెన్నకేశవులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంభం: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సోమవారం కంభంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మికులు, శానిటేషన్ వర్కర్లు, స్థానిక కందులాపురం కూడలి నుంచి బస్టాండు, చౌక్ సెంటర్ మీదుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు తోట తిరుపతిరావు, మండల నాయకులు ఎంఎస్ బేగ్, దానం, వెంకట్, యూటీఎఫ్ నాయకులు వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఖాసిం, భవన నిర్మాణ నాయకులు రోశయ్య, మహబూబ్‌బాషా, రమణ, పలక రిక్షా నాయకులు వెంకటేశ్వర్లు, రంగడు, ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు.

ముండ్లమూరు: మేడే వేడుకలను మండలంలోని మారెళ్ల, ముండ్లమూరు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ఆయా పార్టీల జెండాలు ఎగురవేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు సుంకర అంజిరెడ్డి, వెల్లంపల్లి ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అభివృద్ధి పరుగులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: జగనన్న పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాల సందర్భంగా మండలంలోని గనివానిపాడు గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాట కచేరి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మంగారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శంకరరెడ్డి, సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైవీ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న బాలు, నాయకులు



వైవీకి శుభాకాంక్షలు చెబుతున్న తాళ్లూరు నేతలు



కంభంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

గిద్దలూరు రూరల్: వైవీ యువసేన అధ్యక్షుడు బాలు ఆధ్వర్యంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువకులు రక్తదానం చేశారు. భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యుడు సూరిబాబు, అర్ధవీడు జెడ్పీటీసీ చెన్ను విజయమ్మ, నరవ సర్పంచి బండి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు కడప వంశీధరరెడ్డి, భూమా నరసింహారెడ్డి, డాక్టర్ జేవీ నారాయణ, ఓబులరావు, బోయిళ్ల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కంభం: టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం కంభంలో ఘనంగా నిర్వహించారు. సయ్యద్ రఫీ (ఎన్ఆర్ఐ) ఆధ్వర్యంలో కందులాపురం కూడలిలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. తన తండ్రి సయ్యద్ నజీర్ జ్ఞాపకార్థం నిత్యం రద్దీగా ఉండే చౌక్ సెంటర్‌లో కూలింగ్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అర్ధవీడు ఎంపీపీ మేడూరి వెంకట్రావు, జెడ్పీటీసీ చెన్ను విజయ, డాక్టర్ జేవీ నారాయణ, డాక్టర్ అన్వర్ బాషా, బాదరయ్య, ఉస్మాన్ బాషా, సయ్యద్ అన్వర్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాళ్లూరు: టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు ఆయన్ను సోమవారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎ అంజలి ప్రసాద్‌రెడ్డి, మునికుమార్ యాదవ్ తదితరులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఉన్నారు.

పశువైద్య సేవలు ఉపయోగించుకోండి



పశుపోషకులతో మాట్లాడుతున్న జేడీ బేబీరాణి

కొనకనమిట్ల: రైతు భరోసా కేంద్రాల్లో పశువైద్య సిబ్బంది సేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ జేడీ బేబీరాణి సూచించారు. సోమవారం కొనకనమిట్ల పశువైద్యశాలను ఆమె సందర్శించారు. పశుపోషకులతో మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు పశువులకు ఉచిత కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అన్ని పశువైద్యశాలల్లో పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జగనన్న పాలవెల్లువ పథకంతో పాడి రైతులకు అన్ని విధాలా మేలు చేకూరుతోందన్నారు. టీఎంఆర్ సమీకృత దాణా అవసరమైన రైతులకు సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అమూల్య, సిబ్బంది పాల్గొన్నారు.

వేకువ జామునే పింఛన్ పంపిణీ

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుకను సోమవారం తెల్లవారు జాము నుంచే వలంటీర్లు గ్రామాల్లో పంపిణీ చేశారు. మండలంలో ఇప్పటి వరకు 76 శాతం పింఛన్‌లు పంపిణీ చేశారని, ఈ నెల 5వ తేదీ లోపు పూర్తిగా పంపిణీ చేయాలని ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఆదేశించారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పింఛన్లు పంపిణీ చేయాలని, నగదు కార్యదర్శుల పర్యవేక్షణలో పంపిణీ చేయాలని ఎంపీడీవో సూచించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

దర్శి టౌన్: దర్శి నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ జీఎల్ ప్రసాద్ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ వై.మహేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. న్యాయవాదులు సుబ్బారెడ్డి, మనోహరమ్మలు మున్సిపల్ సిబ్బంది, కార్మికులకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు.

యోగా తరగతులు ప్రారంభం

పెద్దదోర్నాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఎంపీపీ గుమ్మా పద్మజ, గుమ్మా యల్లేషులు తమ కుమారుని జ్ఞాపకార్థం వేసవిలో వినియోగించే యోగా దుస్తులు విద్యార్థులకు అందజేశారని ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సలాం తెలిపారు. శిక్షణ తరగతులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే నెల 1వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. యోగా మాస్టర్స్ మహేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.సుబ్రహ్మణ్యం, పి.రామానాయక్ పాల్గొన్నారు.

రెడ్డి హాస్టల్‌కు స్థలం కేటాయించాలి

మార్కాపురం: స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి పలువురు హాజరై అర్జీలు అందజేశారు. పేద రెడ్డి విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి రెడ్డి సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి వినతి పత్రం అందించారు. అలాగే దివ్యాంగులు, వయోవృద్ధులు, హిజ్రాలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. 2020లో ఎంపీ ల్యాడ్స్‌తో అలీంకో సంస్థ వారు క్యాంప్ నిర్వహించి ఉపకరణాలు మంజూరైనా ఇంతవరకు పంపిణీ చేయలేదని వాటిని వెంటనే అందించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

తాళ్లూరు: కొర్రపాటివారిపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మద్దిశెట్టి యూత్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తి కోసం వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర సూచనల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జేసీఎస్ గ్రామ కన్వీనర్ విష్ణు తెలిపారు.

ఎంపీడీఓగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

తాళ్లూరు: తాళ్లూరు ఇన్‌చార్జి ఎంపీడీఓగా వై. శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీఓ కీర్తి శిక్షణ కోసం వెళ్లడంతో కార్యాలయ పర్యవేక్షకుడు వజ్జా శ్రీనివాసరావును ఇన్‌చార్జిగా నియమించారు. ఆయన విముఖత చూపడంతో మద్దిపాడు ఎంపీడీఓ వై.శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు.